సచివాలయాల తనిఖీ

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని వార్డు సచివాలయాలను మంగళవారం పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ఎస్‌పి నయుం అహ్మద్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్థానిక 29, 30, 1, 2 వార్డు సచివాలయాలలో రికార్డులు పరిశీలించి సిబ్బంది పనితీరును సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అర్జీలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నూతనంగా తలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం నూరు శాతం అమలయ్యేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమయపాలన పాటించడంతోపాటు డ్రెస్ కోడ్ తప్పనిసరిగా నిర్వర్తించాలని హెచ్చరించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మునిసిపల్ మేనేజర్ వెంకట్రావు పాల్గొన్నారు.

నూతన ఎంఈఓలకు ఎస్టీయూ సత్కారం

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రకాశం జిల్లా పర్చూరు మండల విద్యాశాఖాధికారిగా పని చేస్తూ తాడేపల్లి మండల విద్యాశాఖాధికారి-2గా నియమితులైన డి.నాగేశ్వరరావును మంగళవారం తాడేపల్లి ఎస్టీయూ మండల శాఖ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రస్తుత మండల విద్యా శాఖాధికారిగా పనిచేస్తున్న జి.సత్యనారాయణమూర్తిని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి కె.జోజప్ప, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సురేష్‌బాబు, ఎల్.రవీంద్రరావు, గౌరవాధ్యక్షులు ఎస్.వరకుమార్, ఎస్టీయూ నాయకులు సిహెచ్ వెంకటేశ్వర రావు, ఎం.అజయ్ రెడ్డి, ఆర్.కుమారస్వామి, ఎస్.మధు బాబు, ఎం.పద్మావతి, ఎం.నాగరాజు, జి.భారతి రాజా, ఎస్కే మస్తాన్ వలి, ఉదయ్ చంద్, ఎస్.ప్రభాకర్ రావు, కె.శామ్యూల్, బి.వేణు, పి.హరి బాబు, పి.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాగును తలపిస్తున్న సీసీ రోడ్డు

విశాలాంధ్ర-తాడేపల్లి : కుంచనపల్లి గ్రామం 8వ వార్డులో సీసీ రోడ్డు దుస్థితి అధ్వానంగా మారింది. మంగళవారం కురిసిన అకాల వర్షానికి వాగును తలపించే విధంగా వర్షపు నీరు చేరింది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పరిసరాలలో వాడిన వ్యర్థపు నీరు, వర్షపు నీరు రోడ్డుపై చేరుతుంది. గతంలో అనేకసార్లు ఇదే రోడ్డుపై వర్షపు నీరు చేరి, స్కూలుకు వెళ్లే చిన్నారులు జారిపడిన సందర్భాలు అనేకం. సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు కానీ, రోడ్డు ఎత్తు పెంచకపోవడం వలన వర్షాలు కురిసినప్పుడు నీళ్లు అధికంగా చేరి మహిళలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆరుమళ్ళ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తక్షణమే సంబంధిత సచివాలయ, మున్సిపల్ అధికారులు స్పందించి సీసీ రోడ్డు ఎత్తును పెంచాలని అధికారులను కోరుతున్నారు.

బాధిత రైతులకు పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-తెనాలి : జగడిగుంటపాలెంలో విద్యుత్ తీగలు రాపిడితో రవ్వలు పడి 25 ఎకరాల వరికుప్పలు కాలిపోయాయి. రైతులు కుర్రా సీతారామయ్య, శివరామకృష్ణలకు తీరనష్టం వాటిల్లింది. వారికి నష్టపరిహారం చెల్లించాలని గుంటూరు జిల్లా రైతు సంఘ ఉపాధ్యక్షుడు ములాకా శివసాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట బూడిదపాలవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు రైతులతో కలిసి వారిని ఓదార్చి పంట నష్టాన్ని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

గుండెజబ్బులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తెనాలి : గంగానమ్మపేటలోని శ్రీకన్యకా పరమేశ్వరి వైశ్యవిద్యానిధిలో మంగళవారం జరిగిన సమావేశంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గుండె సంబంధ వ్యాధులపై అవగాహన సదస్సు జరుగునని ప్రముఖ యోగా గురువు కిశోర్ గురూజీ తెలిపారు. ఉదయం 6గంటలకు కార్యక్రమం మొదలవుతుందని అన్నారు. కార్యక్రమంలో డా॥దక్షిణామూర్తి, ఐనంపూడి శరత్‌బాబు, పెండేల వెంకట్రావు, అన్నవరపు సత్యనారాయణ, ప్రభృతులు పాల్గొంటారని చెప్పారు. ఉత్తమ నర్సులకు నగదు పురస్కారంతో సత్కరిస్తారని ఆయన తెలిపారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు బాధ్యతలు

విశాలాంధ్ర-తెనాలి : మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.రమేష్‌బాబు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌ను కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలని, ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకోవాలని, నేరాల సంఖ్య తగ్గేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రమేష్ బాబుకు అభినందనలు తెలియజేశారు.

బీసీలే ప్రభుత్వాన్ని గద్దె దించుతారు..

విశాలాంధ్ర-తెనాలి : ఏ బీసీలయితే జగన్‌ను సీఎం అందలమెక్కించారో వారే ఆయన్ని గద్దె దించబోతున్నారని తెనాలి టీడీపీ బీసీ సెల్ నాయకులు పేర్కొన్నారు. ఇటీవల చెరుకుపల్లి మండలానికి చెందిన 10వ తరగతి చదువుతున్న అమర్నాథ్ అమానుష హత్యపై మంగళవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తండ్రిలేని కుటుంబంపై వైసీపీ గుండాలు అక్కసు పెంచుకొని దారి కాచి చిత్రహింసలు పెట్టి పెట్రోల్ పోసి తగలబెడితే కనీసం సంతాపం, సానుభూతి కూడా తెలియజేయపోవడం దుర్మార్గపు చర్య అని ఎంపీ హోదాలో ఉన్న మోపిదేవి వెంకటరమణను వారు విమర్శించారు. కార్యక్రమంలో తాడిబోయిన హరిప్రసాద్, జొన్నాదుల మహేష్, సోమవరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'జావలిన్ త్రో'లో కాంస్య పతకం సాధించిన రేష్మి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఒడిసా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో ఈ నెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరిగిన 62వ జాతీయ అంతర్రాష్ట్ర అథ్లెటిక్ పోటీల్లో గుంటూరుకు చెందిన కె.రేష్మి మహిళల జావలిన్ త్రో ఈవెంట్‌లో 50.94 మీటర్లు దూరం విసిరి కాంస్య పతకం సాధించినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ తెలిపారు. రేష్మి గతంలో గుజరాత్‌లో జరిగిన 36వ జాతీయ క్రీడల్లో రజత పతకం సాధించింది. రేష్మి జాతీయ పోటీల్లో పాల్గొనడానికి స్పాన్సర్ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వారికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ పోటీల్లో కాంస్య పతకం సాధించినందుకు జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యవర్గం, డీఎస్ఆర్ ఫ్రెండ్స్ సర్కిల్, రోటరీ క్లబ్, డీపీఎస్ డైరెక్టర్ చుక్కపల్లి రాకేష్, రేమాండ్స్ షోరూమ్ అధినేత టి.అరుణ కుమార్, అథ్లెటిక్స్ సంఘం ఉపాధ్యక్షుడు, సహస్ర ఆర్థో న్యూరో క్లినిక్ అధినేత డాక్టర్ ఎం.శివకుమార్, చైర్మన్ జి.శేషయ్య, రోటరీ డైరెక్టర్ పీఆర్ అంకాల సుబ్బారావులు అభినందనలు తెలియజేశారు.

వెంకటేశ్వర విజ్ఞాన మందిరాన్ని పరిశీలించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక, సమ్మేళనాలు ఈ నెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గుంటూరు నగరంలో జరుగుతున్న నేపథ్యంలో వెంకటేశ్వర విజ్ఞాన మందిరాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, జంగాల అజయ్‌కుమార్, సీపీఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, ఉపాధ్యక్షులు షేక్ సుభాని, జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చల్లా మరియదాసు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య, జంగాల అజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రజలను, యువతను చైతన్యపరుస్తూ ఆర్థిక, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ విద్య, వైద్యం, ఉపాధి, ప్రాథమిక హక్కుల పరిరక్షణకై ఉద్యమిస్తూ శాంతి, అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఏఐవైఎఫ్ రాష్ట్రస్థాయి యువజన విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సమ్మేళనాలు గుంటూరు నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళనాలకు రాజ్యసభ సభ్యులు పి.సంతోష్ కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు సుక్జిందర్ మహేశరి, జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్, ప్రముఖ గాయకులు వందేమాతరం శ్రీనివాస్, ప్రముఖ వాగ్గేయకారులు గోరేటి వెంకన్న, ప్రముఖ యువ రచయిత పాటల రాంబాబు, మిమిక్రీ ఆర్టిస్ట్ రమేష్, కళాకారులు జీడీ సారయ్య, జేవీవీ వ్యవస్థాపక అధ్యక్షులు వి.బ్రహ్మారెడ్డి, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసర్ ఖాసిం, ఏఎన్‌యూ ప్రొఫెసర్ ఎన్.అంజయ్య, ఎస్‌వీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ కె.రాజశేఖర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మాజీ అధ్యక్షులు దోసపూడి సోమసుందర్, విద్యావంతులు, మేధావులు, కళాకారులు, ప్రజానాట్యమండలి నేతలు పాల్గొంటారని తెలిపారు.

విద్యుత్ చార్జీల పెంపుపై నిరసనాగ్రహం..

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు చార్జీలు పెంచి ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతి రేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపుదలను వ్యతిరేకిస్తూ మంగళవారం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పాత బస్టాండ్ కూడలి వద్ద విద్యుత్ బిల్లులను మంటల్లో తగలబెట్టారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపమని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, సుమారుగా రూ.50 వేల కోట్ల భారాలను ఇప్పుడు ప్రజలపై మోపుతున్నారని మండిపడ్డారు. విద్యుత్తు తక్కువ ధరకే దొరుకుతున్న మార్కెట్లో అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం వెనకడుగు వేసేలా ఉద్యమించాలన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే అమలు చేయని విద్యుత్ సంస్కరణలను ప్రైవేటీకరణ విధానాలలో రాష్ట్రంలో అమలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం తీసుకొచ్చే సంస్కరణల వల్ల పెట్రోల్, డీజిల్ చార్జీలు రోజువారి ఎలా వడ్డిస్తున్నారో విద్యుత్ చార్జీలు కూడా అలానే ప్రభావం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు తెలియకుండానే స్మార్ట్ మీటర్ల పేరుతో వేల కోట్ల భారం మోపుతున్నారని చెప్పారు. అలాగే సర్దుబాటు చార్జీల విధానాన్ని రద్దు చేయాలని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణను ప్రభుత్వాలు విరమించాలని వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు పెట్టవద్దని డిమాండ్ చేశారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల కళ్ళుగప్పి సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా రూ.6 వేల కోట్ల భారం వేశారని అన్నారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పెంచి ప్రజలకు ట్రిబుల్ షాక్ ఇచ్చిందన్నారు. పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారని, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రభుత్వాలు సామాన్యుడి నడ్డి విరిచాయని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, కాబోతు ఈశ్వరరావు, చిన్ని సత్యనారాయణ, తుడిమెళ్ళ వెంకటయ్య, జవ్వాది, సాంబశివరావు మిట్టబోలు వెంకటేశ్వరరావు, గౌహర్ జానీ, దొడ్డి ఈశ్వరరావు, పంతగాని మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

జేసీని కలిసిన డొక్కా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారిని మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ సమస్యలపై కొద్దిసేపు జేసీ రాజకుమారితో చర్చించారు. జిల్లాలో తమ దృష్టికి వచ్చిన సమస్యలు ఏవీ కూడా పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు సకాలంలో అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు అందించే విధంగా కృషి చేయాలని కోరారు.

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేది స్థానిక ఎన్‌టీఆర్ స్టేడియంలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగా దినోత్సవ కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వడ్డీ లేకుండా పన్ను చెల్లింపునకు నెలాఖరు వరకే గడువు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: 2023-24 మొదటి అర్థ సంవత్సరానికి వడ్డీ లేకుండా ఆస్తి పన్ను చెల్లించడానికి ఈ నెలాఖరు వరకే గడువు ఉందని, పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వడ్డీ లేకుండా పన్ను చెల్లించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 1 నుండి పన్ను బకాయిపై రూ.100 కి రూ.2 వడ్డీ పడుతుందన్నారు. ఇప్పటికే డిమాండ్ నోటీసులు సచివాలయాల వారీగా పంపిణీ చేయడం జరిగిందని, ఎవరికైనా అందకుంటే అందుబాటులోని వార్డ్ సచివాలయం అడ్మిన్ కార్యదర్శి ద్వారా తీసుకోవచ్చని పేర్కొన్నారు.

1వ వార్డులో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

విశాలాంధ్ర-పొన్నూరు : పురపాలక సంఘం పరిధిలోని ఒకటో వార్డులో మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎస్‌పి నయుం అహ్మద్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. వార్డులోని చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు మురుగు కాలువల్లో దోమల నివారణకు పైరోసిన్ మలాదిన్ పిచికారి చేయించారు. గృహ యజమానులు ఇంటి వ్యర్థాలను రోడ్లపై వేయకుండా మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు పారిశుద్ధ్యంపై అవగాహన కలిగి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని యజమానులను కమిషనర్ నయుం కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ కల పేద విద్యార్థులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సమాజంలో ప్రతిభ గల పేద విద్యార్థులను ఆదుకోవాలని ఏఎన్‌యూ విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శామ్యూల్ అన్నారు. ఈ మేరకు స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని బాలికల వసతి గృహంలో మంగళవారం అమరావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ గల పేద విద్యార్థినీలకు ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ మహిళల విద్యాభ్యాసం పెరిగితే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించటానికి అమరావతి ఫౌండేషన్ కృషి చేస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు కొండవీటి నరసింహారావు, కార్యదర్శి ఆంధ్రా బ్యాంక్ విశ్రాంత మేనేజర్ పెద్ది సాంబశివరావు తెలియజేశారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలో మంగళవారం అర్బన్ సీఐ ఎం.బాబీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్, అంబేద్కర్ సెంటర్లలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి లైసెన్స్ లేని వాహనాలు తనిఖీ చేయటంతో పాటు గతంలో 'ఈ' చలానా ద్వారా పెనాల్టీ వేసిన వాహనాలను తనిఖీ చేశారు. తక్షణమే 'ఈ' చలానా చెల్లించాలని సీఐ ఎం.బాబీ వాహన చోదకులను హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. ఎస్సైలు హసీమ్, రామబ్రహ్మంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

చల్లబడిన వాతావరణం

విశాలాంధ్ర-తాడికొండ : మండలంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి వాతావరణం చల్లబడింది. ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. గంట పాటు తేలికపాటు వర్షం కురిసింది. ఉక్కపోతతో తల్లడిల్లిన ప్రజానీకం వర్షం రాకతో కాస్తంత సేద తీర్చుకున్నారు.

చేనేతలకు ధన్యవాదాలు

విశాలాంధ్ర-మంగళగిరి : ధర్నాలను జయప్రదం చేసిన చేనేతలకు ఐక్య కార్యాచరణ రాష్ట్ర కమిటీకు ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం మంగళగిరిలోని మార్కండేయ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ వై.కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు సమర్పించిన చేనేత కార్మికులకు సహకార సంఘాల ప్రతినిధులకు మాస్టర్ వీవర్లకు శ్రేయోభిలాషులకు రాష్ట్ర కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. చేనేతల డిమాండ్లన్నిటిని సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుతున్నామన్నారు. చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం జూలై నెల ఒకటో తేదీన మంగళగిరిలో ఉదయం 10 గంటలకు చేపట్టనున్నారని, కమిటీ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు సకాలంలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో పిల్లలమర్రి బాలకృష్ణ, పిల్లలమర్రి నాగేశ్వరరావు, రామనాథం పరమేశ్వరరావు, కాకుమాను ఫ్రాన్సిస్, కూరపాటి కోటేశ్వరరావు, డోకుపర్తి రామారావు, భీమిశెట్టి బాలతోడేరు, దామర్ల మల్లేశ్వరరావు, కాసుల రవి, గజవల్లి వెంకటకృష్ణ, దొడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమ వైద్య సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు : ఆదిత్య మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ నందు అత్యాధునిక సదుపాయాలతో, నిష్ణాతులైన వైద్య బృందంతో అత్యుత్తమైన సేవలు అందించడం అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త, తులసి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు అన్నారు. తులసి రామచంద్ర ప్రభు, వారి తనయుడు తులసి కృష్ణ చైతన్య జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకుని తులసి గ్రూప్ సంస్థలో పని చేసే సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ఆదిత్య మల్టీ స్పెషలిటీ వారి సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌లో అన్ని రకాల పరీక్షలు చేశారు. మందులు కూడా ఉచితంగా అందజేశారు. అనంతరం డాక్టర్ కృష్ణ స్రవంత్, డాక్టర్ అమూల్య మాట్లాడుతూ ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి కొన్ని వేల మందికి ఉపకార వేతనాలు పంపిణీ చేసిన గొప్ప వ్యక్తి తులసి ప్రభు అని, అటువంటి గొప్ప మనసున్న వ్యక్తి పుట్టినరోజు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ బాలాజీ, పల్మనాలజిస్ట్ డాక్టర్.కాశీరాం, కార్డియాలజిస్ట్ డాక్టర్ రాంబాబు, జనసేన నాయకురాలు పాకనాటి రమాదేవి, ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, మిరియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఏపీ సీఎం అడిషనల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.ఎ.యు.డి ఆర్‌జే విద్యాలతలను కలిసి వినతిపత్రాలు అందజేసినట్లు నారెడ్కో క్రెడాయ్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీఆర్ బాండ్స్, తణుకు బాండ్స్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని వారిని కోరినట్లు తెలిపారు. సింగిల్ విండో సిస్టమ్ కింద అన్ని ఫైల్స్ ఇవ్వాలని విన్నవించుకున్నట్లు వెల్లడించారు. లేబర్ సెస్, నాలా, వీఎల్‌టీ(వేకెంట్ ల్యాండ్ టాక్స్) కన్‌స్ట్రక్షన్ సమయంలో తీసివేయాలని కోరినట్లు తెలిపారు. స్టాంప్స్ అండ్ డ్యూటీస్ సేల్ డీడ్స్ రుసుము 7.5 శాతం నుంచి 6 శాతానికి తగ్గించాలని, అగ్రిమెంట్‌లో స్టాంట్ డ్యూటీ ఆఫ్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్స్ బిల్డర్స్ ఆధ్వర్యంలో అగ్రిమెంట్ చార్జెస్ 5 శాతం నుంచి 1 శాతానికి తగ్గించాలని కోరినట్లు వివరించారు. అదేవిధంగా పోస్ట్ వెరిఫికేషన్ కాకుండా ప్రీ వెరిఫికేషన్ ముందుగా జరగాలని తెలిపారు. ఖాళీ స్థలాల్లో విధించే పన్ను అనప్రూవ్ లేఔట్స్‌కి ప్రస్తుతం 14 శాతం ఉన్నటువంటి టాక్స్‌ని 10 శాతానికి తగ్గించాలని, లౌఔట్స్‌లో గ్రామకంఠాలను 500 మీటర్ల వరకు అనుమతి కావాలని కోరినట్టు తెలిపారు. ఈ సమావేశంలో నారెడ్కో ప్రెసిడెంట్ పి.నాగ వంశీ, సెక్రెటరీ వి.శ్రీనాథ్, స్టేట్ సెక్రటరీ ఎం.సీతారామయ్య, ట్రెజరర్ డి.అర్జున్ సాయి పాల్గొన్నారు.

దయా హృదయ సేవా సంస్థలో ఉచిత భోజనం, వసతి, విద్యావకాశాలు

విశాలాంధ్ర-గుంటూరు : మూడు దశాబ్దాల క్రితం ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ దయాకర్ సామాజిక స్పృహతో వీధి, అనాథ బాలలను చేరదీసి వారికి కావలసిన ఉచిత భోజనం, వసతి కల్పిస్తూ పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు విద్యావంతులయ్యే అవకాశాలు కల్పించారని తద్వారా అనేకమంది విద్యార్థులు ఇంజనీర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, అకౌంటెంట్స్ తదితర రంగాలలో స్థిరపడ్డారని ప్రముఖ ఆడిటర్, దయా హృదయ సేవా సంస్థ అధ్యక్షులు తుమ్మూరు శ్రీహరి రెడ్డి అన్నారు. స్థానిక అమరావతి రోడ్డు అన్నదాన సమాజం ప్రాంగణంలోని దయా హృదయ సేవా సంస్థలో ఇంజనీరింగ్ చదివే విద్యార్థికి మంగళవారం పుస్తకాలు అందించిన అనంతరం అధ్యక్షులు శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ దయా హృదయ సేవా సంస్థకు క్రేన్, రోటరీ, ఐటీసీ, పోలిశెట్టి, బొమ్మిడాల, ట్రిపుల్ ఎక్స్ మాణిక్యవేలు వంటి నగరంలోని అనేకమంది ప్రముఖులు చేయూత నందించి పేద అనాథ బాలలు క్రమశిక్షణతో చదువు కొని వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించారని చెప్పారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఆరవ తరగతి నుంచి హైస్కూలు, జూనియర్, డిగ్రీ, పీజీ చదువు కొనే మగవారికి ఉచిత వసతి, అల్పాహారం, భోజనంతో పాటు ఆర్థికంగా వెనుకబడ్డ విద్యార్థులకు దాతల సహకారంతో ఫీజులు కూడా చెల్లించే సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 94402 64619కు సంప్రదించాలని కోరారు. కార్యదర్శి అంగలకుదుటి బ్రహ్మేంద్రరావు, కోశాధికారి కె.సుబ్రహ్మణ్యం, సభ్యులు కొండా శివరామిరెడ్డి, పీపీకే రామారావు, జి.శ్రీనివాస్, డాక్టర్ కె.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

మసీద్ ప్రహరి తిరిగి నిర్మించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మురికి కాలువల నిర్మాణ పనులలో భాగంగా తూర్పు నియోజకవర్గం 14వ వార్డు చాకలి బావి వద్ద ఉన్న మసీద్-ఏ-ఉమర్ ప్రహరి గోడ కొంతమేరకు పోయింది. ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా మసీద్-ఏ-ఉమర్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మురికి కాలువ నిర్మాణ పనులలో భాగంగా కొంతమేరకు పోయిన ప్రహరిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నిర్మాణ పనులలో భాగంగా పోయిన మసీద్ ప్రహరి గోడను తిరిగి నిర్మించాలని నగరపాలక సంస్థ అధికారులకు ఆదేశించారు. స్పందించిన అధికారులు తిరిగి ప్రహరి గోడను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో మసీదు కమిటీ వారు ముస్తఫాకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పర్యటనలో 14వ డివిజన్ కార్పొరేటర్ వేముల జ్యోతి పద్మజ శ్రీనివాస్, 13వ డివిజన్ కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు, మసీద్-ఏ-ఉమర్ కమిటీ అధ్యక్షులు షేక్ చాంద్‌బాషా, సెక్రెటరీ షేక్.సుభాని, షేక్ అస్లం, స్థానిక వైసీపీ నాయకులు వల్లెపు బాబు, శేఖర్ రెడ్డి, అచ్చి కిరణ్, వెంకటేశ్వర్లు, వేణు తదితరులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని అవగాహన సంస్థ సభ్యులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రాధాన్యత'పై కార్యక్రమం జరిగింది. యోగా శిక్షకులు బసవగుప్తా అధ్యక్షత వహించారు. అనంతరం ప్రముఖ యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ శరీరాన్ని, మనసును ఏకకాలంలో అదుపులో ఉంచుకుని ఏకాగ్రతను సాధించి ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాపై ప్రతి ఒక్కరూ మక్కువ పెంచుకోవాలన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ అవగాహన సంస్థ ఇప్పటి వరకు 1240 ఉచిత యోగా శిక్షణా శిబిరాలు నిర్వహించిందన్నారు. ఎంతోమంది యోగా గురువులు అవగాహన యోగా కేంద్రం ద్వారా శిక్షణ పొంది ఇప్పుడు అనేక ప్రాంతాల్లో యోగాచార్యులుగా విలసిల్లుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగాచార్యులు పి.కొండయ్య, తల్లం వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

విద్యార్థులపై శ్రద్ధ వహించండి

విశాలాంధ్ర-తాడికొండ : విద్యార్థుల చదువుల పట్ల వార్డెన్లు శ్రద్ధ వహించాలని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ కోరారు. గుంటూరు నగరంలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్‌లతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుందన్నారు. హాస్టల్లో ఖాళీలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మెనూ తప్పక పాటించాలన్నారు. వైద్య సహాయకులను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యతను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు భవాని, శారదా, రాణి, లీలాబాయి, సుధారాణి, ఆర్.శ్రీను, విజయ భాస్కరరావు, వెంకటేశ్వరరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-కొల్లిపర : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిపీడితులకు మూడవ విడత పౌష్టికాహార సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెనాలి క్షయ వ్యాధి నివారణ కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ దర్శిజీవన లత తెలిపారు. క్షయ వ్యాధి పీడితులు మనోధైర్యంతో ప్రభుత్వం అందించే వైద్య సలహాలు, మందులు వాడుకుంటూ పోషకాహార విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పేర్కొన్నారు. క్షయ వ్యాధి నివారించుకోతగినదని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో టీవీ సూపర్‌వైజర్ పల్లెకొండ రవికుమార్, సమాజ ఆరోగ్యఅధికారిణి దాసరస్వరూప రాణి, ఆరోగ్య విస్తరణాధికారి తుమ్మా నాగరాజు, పీహెచ్ఎన్ నెల్లమర్లకోటేశ్వరి, షేక్ మస్తాన్ బి పాల్గొన్నారు. భారతీయ స్టేట్ బ్యాంక్ వారి సౌజన్యంతో పోషకాహార ప్యాకెట్స్ 13 మందికి మూడు నెలలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అగ్ని ప్రమాదంలో లక్ష ఆస్తి నష్టం

విశాలాంధ్ర-చేబ్రోలు : అగ్ని ప్రమాదంలో లక్ష ఆస్తి నష్టం జరిగిన సంఘటన చేబ్రోలులోని కొత్తరెడ్డిపాలెంలో చోటుచేసుకుంది. తహశీల్దార్ గోపాలకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం కొత్తరెడ్డిపాలెంకి చెందిన సుజాత ఇంట్లో సోమవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించి లక్ష రూపాయలు మేరకు ఆస్తి నష్టం సంబంధించిందని తెలిపారు. తక్షణ సహాయంగా నిత్యవసర సరుకులు, నగదును అందజేశారు.

CHANGE OF NAM

I, **YARAGANI SRINIVASA RAO** (Old Na S/o. (Late) **YARAGANI SATYANARAYA** R/o. D.No.12-11-584, 2nd Lane Ramire Thota, Behind Nagarjuna Nursing Ho Guntur - 522001, Guntur District, Anc Pradesh, have changed my name **YARAGANI SREENIVASA RAO**. Herea my name is known as **YARAG SREENIVASA RAO**.

CHANGE OF NAM

I, **JAMPANI JYOSTNA DEVI** (Old Na W/o. SAMINENI ANTHONY RAJ, F D.No.54-17-3085, Rahul Gandhi Na 6th Lane, C.I. Gari House, R.T.C. Col Guntur - 522001, Guntur Distr Andhra Pradesh, have changed name to **SAMINENI JYOTHSNA DI** Hereafter my name is known **SAMINENI JYOTHSNA DEVI**.

Before The Hon'ble District Consumer's Dispute Redressal Commission Krishna At Vijayawada

E.A.No: 11/2023 in C.C. 52/2020

Between :
Davuluri Narayana Rao - **Complainant**
And
1. M/s. Corporate Associates Rep.by Mg.Director Maddela Chaitanya Vijayakar D.No: 6-10-2/1, 10/3rd lane Arundelpet, Guntur - 522002.
2. M.Mohan Krishna Authorized Person M/s Corporate Associate D.No: 6-10-2/1, 10/3rd lane Arundelpet, Guntur - 522002.

పై నెంబరు E.A. నందు, **1&2వ** ప్రతివాదులు హాజరు నిమిత్తం **ది.10-07-2023** వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా రోజున **ఉదయం గం.10.30 ని॥లకు** సదరు ప్రతివాదులుపై కోర్టు ఎదుట హాజరై తమకు గల అభ్యంతరాలు తెలియజేయగలరు. లేని యెడల పరోక్షంగా తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 10-07-2023

Madhava Kumar Mandavelli, Venkateswara Rao Satuluri
Advocates
Dr.No: 2-11, Yalala Bazar
Nunna - 521212 , N.T.R District
Cell : 9849304162, 9491733832

Vijayawada 10-6-2023

Before The Hon'ble District Consumer's Dispute Redressal Commission Krishna At Vijayawada

E.A.No: 12/2023 in C.C. 55/2020

Between :
Bagadi Durga Prasad S/o. B.Rama Rao, R/o. Officer.mess Suryaraopet, G.R.R Vijayawada -520002.
- **Complainant**
And
1. M/s. Corporate Associates Rep.by Mg.Director Maddela Chaitanya Vijayakar D.No: 6-10-2/1, 10/3rd lane Arundelpet, Guntur - 522002.
2. M.Mohan Krishna Authorized Person M/s Corporate Associate D.No: 6-10-2/1, 10/3rd lane Arundelpet, Guntur - 522002.

పై నెంబరు E.A. నందు, **1&2వ** ప్రతి వాదులు హాజరు నిమిత్తం **ది.10-07-2023** వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా రోజున **ఉదయం గం.10.30 ని॥ లకు** సదరు ప్రతివాదులుపై కోర్టు ఎదుట హాజరై తమకు గల అభ్యంతరాలు తెలియజేయగలరు. లేని యెడల పరోక్షంగా తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 10-07-2023

Madhava Kumar Mandavelli, Venkateswara Rao Satuluri
Advocates
Dr.No: 2-11, Yalala Bazar
Nunna - 521212 , N.T.R District
Cell : 9849304162, 9491733832

Vijayawada 10-6-2023

Before The Hon'ble District Consumer's Dispute Redressal Commission Krishna At Vijayawada

E.A.No: 13/2023 in C.C. 56/2020

Between :
Koduru Reddy Prasad Raju, S/o. K. Radha Krishnam Raju
R/o. Officer. mess Surya raopet, G.R.R Vijayawada -520002. - **Complainant**
And
1. M/s. Corporate Associates Rep.by Mg.Director Maddela Chaitanya Vijayakar D.No: 6-10-2/1, 10/3rd lane Arundelpet, Guntur - 522002.
2. M.Gowsia Sulthana Authorized Pers on M/s Corporate Associate D.No: 6-10-2/1, 10/3rd lane Arundelpet, Guntur-522002.

పై నెంబరు E.A. నందు, **1&2వ** ప్రతి వాదులు హాజరు నిమిత్తం **ది.10-07-2023** వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా రోజున **ఉదయం గం.10.30 ని॥ లకు** సదరు ప్రతివాదులుపై కోర్టు ఎదుట హాజరై తమకు గల అభ్యంతరాలు తెలియజేయగలరు. లేని యెడల పరోక్షంగా తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 10-07-2023

Madhava Kumar Mandavelli, Venkateswara Rao Satuluri
Advocates
Dr.No: 2-11, Yalala Bazar
Nunna - 521212 , N.T.R District
Cell : 9849304162, 9491733832

Vijayawada 10-6-2023

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

టీడీపీ మండలాధ్యక్షుడిపై వైసీపీ నాయకుల దాడి

విశాలాంధ్ర-కారంపూడి : టీడీపీ మండల అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణపై వైసీపీ నాయకులు మంగళవారం దాడి చేశారు. ఉదయాన్నే టీ తాగేందుకు చింతపల్లి నుంచి కారంపూడికి వచ్చిన లక్ష్మీనారాయణ, సైదాలపై వైసీపీ నాయకులు దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు కారంపూడి చేరుకొని కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. అన్యాయంగా తమ పార్టీ అధ్యక్షుడిపై చేయి చేసుకోవటం ఏమిటీ అంటూ ఒక దశలో లక్ష్మీనారాయణ వర్గీయులు పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు సిద్ధపడ్డారు. దాడికి పాల్పడ్డ వ్యక్తులు ఆర్ అండ్ బీ బంగ్లాలో ఉన్నారన్న సమాచారం తెలుసుకోవటంతో కార్యకర్తలు బంగ్లాను చుట్టుముట్టారు. వైసీపీ నాయకుల కారు అద్దాలను పగులగొట్టారు. సీఐ దార్ల జయకుమార్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి చేరుకొని అందరిని పంపించి వేశారు. ఈ విషయమై ఇరుపార్టీల వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

యోగాతో ఆరోగ్యమైన జీవితం

విశాలాంధ్ర-నూజెండ్ల : యోగా తో ఆరోగ్యవంతమైన జీవితాన్ని నిర్మించుకోవచ్చని ప్రభుత్వ ఆయుష్ వైద్య అధికారి ఆర్.శ్రీని వాస్ అన్నారు. తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ కమిషనర్ ప్రాంతీయ ఉపసంచాలకులు, ఎస్ఎమ్ఓ ఆదేశానుసారం మంగళవారం ములకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ పైన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ యోగ ప్రాముఖ్యతను తెలియపరిచి యోగా చేయడం వల్ల ఆరోగ్యవంతమైన సమాజాన్ని, వసుదైవ కుటుంబాన్ని తయారు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మి, వీరాస్వామి, పానకాలరెడ్డి, హారిక, విజయలక్ష్మి, రాజకుమారి, వకుళ, సుదర్శన్, యోగా టీచర్లు వేంకటచారీ, మధులత, ఏఎన్ఎం మహాలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా యోగా వేమన జయంతి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో మంగళవారం వేమన యోగి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు కవీశ్వరానంద స్వామి మాట్లాడుతూ వేమన యోగి పద్యాల ద్వారానే అనేకమంది కవులకు ఆదర్శంగా మనిషి జీవితానికి కావలసిన ఆణిముత్యాల పద్యాలను ప్రపంచానికి అందించారని, అలాంటి మహనీయులను వార్షికోత్సవం జరుపుకోవడం శుభపరిణామమని అన్నారు. ప్రతి మనిషి అనేక తప్పులు చేసినప్పటికీ సర్దిద్దుకున్న వారు మహనీయుల వుతారని అలాంటి వ్యక్తి వేమన అన్నారు. నిర్వాహకులు కొల్లి బ్రహ్మారెడ్డి, శ్రీని వాస్ రెడ్డి, బి.ముసలయ్య, సిగ్గ వెంకటేశ్వరరావు, మహాలక్ష్మి, వీరమ్మ, పద్మావతి, సుబ్బారావు, మునగోటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని యోగి వేమన పద్యాల పుస్తకాలు పంపిణీ చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

సున్నపు బట్టీలో పడి కార్మికుడి సజీవ దహనం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పట్టణంలోని లెనిన్‌నగర్ వద్ద గల శ్రీజ కెమికల్ ఇండస్ట్రీ బట్టీలో పడి ఆకుల బ్రహ్మయ్య (40) అనే కార్మికుడు సజీవ దహనం అయిన ఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం బ్రహ్మయ్య రోజు వారి విధులలో భాగంగా బట్టీలో రాయి నింపేందుకు పైకి ఎక్కగా ప్రమాదవశాత్తు బట్టిలోకి జారిపడిపోయారు. అప్పటికే రాయి కాల్చేందుకు బట్టీలో మంట పెట్టి ఉండటంతో బ్రహ్మయ్య అక్కడే సజీవ దహనం అయ్యాడు. మంట తీవ్రత అధికంగా ఉండటంతో తోటి కూలీలు అక్కడకు చేరుకున్న కుటుంబ సభ్యులు చూస్తూ ఉండిపోవడం తప్ప ఏమి చేయలేకపోయారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమార్డు ఉన్నట్లు బంధువులు తెలిపారు.

ఎంఈవో-2గా శివ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతల నూతన ఎంఈఓ-2 వై.శివ నాగేశ్వరరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. వీరు నూజెండ్ల మండలం పీఎస్ పల్లె జడ్పీ హై స్కూలు, ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. వీరికి యుటిఎఫ్, ఎస్టీయు, ఇతర ఉపాధ్యాయ సంఘాల నేతలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

బాధితులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ సహాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మండలంలోని మురికిపూడి గ్రామంలో ఒంటి పులి రాజు ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైంది. విషయం తెలుసుకున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా మంగళవారం బాధితుల కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమములో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, జమ్మలమడక ఆది బాబు, సుంకర ఆనంద బాబు, ఎన్.యేసు రాజు, మహేష్, ముత్యాలు, యెహోషువ, వినోద్, అంజిబాబు, జకరయ్య, కొమ్మనబోయిన రమేష్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్థిక విద్యపై క్విజ్

విశాలాంధ్ర-యడ్లపాడు : ఆర్థిక విద్యపై బుధవారం విద్యార్థులకు యడ్లపాడులో ఆర్బీఐ క్విజ్ నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు మండల కేంద్రమైన యడ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివే 8, 9, 10 విద్యార్థులను గ్రూపుకు ఇద్దరు చొప్పున టీములు చేసి 20 ప్రశ్నలపై మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల హెచ్ఎం జి.విజయభారతి ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన టీములకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.5 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలు నగదు పురస్కారము ఇవ్వనున్నారు. ప్రథమ స్థానములో వచ్చిన టీమును జిల్లా స్థాయి పోటీలకు మండల టీముగా ఎంపిక చేయనున్నారు. పోటీలను ఆర్బీఐ ప్రతినిధిగా స్థానిక యూనియన్ బ్యాంకు వారు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.విజయభారతి ఆధ్వర్యములో నిర్వహించనున్నారు. పోటీలలో పాల్గొనే ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ ఇవ్వనున్నారు. మండలంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేటట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని విజయ భారతి కోరారు.

జీవాలకు నత్తల నివారణ మందు

విశాలాంధ్ర-దుర్గి : స్థానిక పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జీవాలకు ఉచిత నత్తల నివారణ మందు తాపించే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ ఎస్.యల్లమంద, ఎంపీటీసీ. కె.గోపాల్, సర్పంచ్. ఆర్. మాణిక్యం పాల్గొని మేకలు, గొర్రెలకు నత్తల నివారణ మందు తాపించారు. అనంతరం డాక్టర్.దిలీప్ మాట్లాడుతూ జీవాల యజమానులు ఆసుపత్రికి వచ్చి మందు తీసుకుని తమ జీవాలకు తాపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవాల యజమానులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లు సమర్థవంతంగా పనిచేయాలి : మంత్రి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సచివాలయ కన్వీనర్లు సమర్థవం తంగా పనిచేస్తూ... రాజకీయ, అధికారిక వ్యవస్థలను సమన్వయ చేసే బాధ్యత మీదేనని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. సచివాలయ కన్వీనర్ల ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జగనన్నకు చెబుతాం కార్యక్రమానికి అనుబంధంగా ఈ నెలలో సురక్ష కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందనివారి వివరాల సమగ్రంగా తీసుకొని తక్షణమే వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవడమే సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కన్వీనర్లు కీలకంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమ రావు, సచివాలయాల మండల జెసిఎస్ ఇన్చార్జీలు కొణతం స్వాతి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, పులిబండ్ల అశోక్, మేడం ప్రవీణ్ రెడ్డి, బొంతు వెంకటరామిరెడ్డి, కట్టా సాంబయ్య, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్, పలువురు సర్పంచులు, మండల స్థాయి నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అధిక ఫీజు వసూళ్లపై అఖిలపక్షం ఆగ్రహం

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం అఖిలపక్ష పార్టీల ప్రజా సంఘాలతో సమావేశం జరిగింది. అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు మాట్లాడుతూ సోమవారం పట్టణంలో ప్రతిపక్షాల ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారన్నారు. వినుకొండలో ఉన్న కార్పొరేట్, ప్రైవేట్ హైస్కూల్లో విచ్చలవిడిగా ఫీజులు పెంచుతూ ప్రజల్ని లూటీ చేస్తున్నారని ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి జీవో నెంబర్ 42 జీవో నెంబర్ 2004 జీవో నెంబర్ ఒకటి సిలో ఉన్నటువంటి ప్రభుత్వ నిబంధన వలనే మీరు అమలు చేస్తున్నారా జీవో నెంబర్ ఒకటిలో ఉన్నట్టే మీ స్కూల్ ఆదాయంలో ఐదు శాతం కంటే ఎక్కువ మీరు లాభం తీసుకోకూడదు స్కూల్ మీద వచ్చిన ఆదాయంలో 50 శాతం అక్కడ పని చేస్తున్నా ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వాలి మీరు ఇస్తున్నారా మీరు పెంచిన ఫీజులు సమాజానికి తెలియపరిచే విధంగా బహిరంగంగా ప్రకటన రూపంలో తెలియపరచాలన్నారు. మీరు జీవో నెంబర్ ఒకటి సిలో మీ స్కూలు పుస్తకాలు, డ్రస్సులు కొనమని గాని ఒత్తిడి చేయకూడదు ఈ నిబంధన మీరు ఏ రోజైనా పాటించారా ఇవి మేము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ జీవోలు అమలు చేయలేని పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అధికారులకు అర్జీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో వినుకొండ ఎంఈఓ స్కూల్స్ యాజమాన్యాన్ని పిలిచి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ జీవో ప్రకారం మీరు నడుచుకోవాలని అలా కాకపోతే మీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జనసేన నాయకులు యన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ యాజమాన్యాలు వేలకువేలు రూపాయలు ప్రజల్ని దబ్బులు దోచుకుంటున్నారని దీని తక్షణమే అరికట్టాలని లేనియెడల అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు సిపిఐ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వినుకొండలో ప్రైవేట్ హైస్కూల్స్‌లో ఫీజులు దందా నడుస్తుందని ఇది ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకమని ఈ అధిక ఫీజుల వెంటనే అరికట్టాలని దీనివల్ల ఎస్టి ఎస్సీ బీసీ మైనార్టీ పిల్లలు ఫీజులు కట్టలేక విద్యకు దూరమవుతున్నారని ఆవేదన చెందారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపాటి రాము మాట్లాడుతూ స్కూల్స్ నడపకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రశ్నించిన వారిపై మాటలతో ఎదురు దాడికి దిగటం ఇది సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా స్కూల్ యజమానులు తప్పుడు పద్ధతులు మానుకొని ప్రభుత్వ నిబంధన ప్రకారం స్కూల్స్ నడపాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఐఎం పార్టీ ఎస్ కే బాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కే నాయుడు, ఎంఆర్పిఎస్ ప్రసన్న, రమేష్, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు ఏం సీతయ్య, ఎస్కే ఫిరోజ్, దుర్గాప్రసాద్ , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వెలుగులోకి కొత్త తరహా మోసం

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గంలో కొత్త తరహా మోసం వెలుగులోకి వచ్చింది. నిత్యం మనం ఇంట్లో వినియోగించే గ్యాస్ సిలిండర్లో రెండు కేజీల గ్యాస్ మాయం అవుతున్న సంఘటన తాజాగా వినుకొండ మండలం పెదకంచర్ల గ్రామంలో వెలుగు చూసింది. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌లో 14 కేజీలు ఉండాల్సిన సిలిండర్‌లో రెండు కేజీలు మాయం అయ్యింది. అయితే పొరపాటున ఒక సిలిండర్‌లో వచ్చింది అనుకుంటే సరే కాని గ్రామంలో పంపిణీ చేసిన అన్ని సిలిండర్ల్లో కూడా 2 కేజీల గ్యాస్ మాయం అవ్వటంతో అసలు బండారం బయటపడింది. ఆ రోజు గ్రామంలోకి వచ్చిన గ్యాస్ బండి ద్వారా సరఫరా అయిన సిలిండర్‌లను అన్నింటిని గ్రామస్తులు ఒక చోటకి తీసుకు వచ్చి కాటా వేయగా అన్ని సిలిండర్లలో 2 కేజీల గ్యాస్ వ్యత్యాసం బయటపడింది. అసలే గ్యాస్ ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇంటికి వచ్చిన గ్యాస్ సిలిండర్‌లో 2 కేజీల గ్యాస్ తగ్గటంతో వారు లబో దిబో అంటున్నారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టి గ్యాస్ కంపెనీపై చర్యలు చేపట్టాలని గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు.

దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రతీ దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పట్టణ సీఐ సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం వినుకొండ పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు వ్యాపారస్తులకు నేరాలు, ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వ్యాపారులు పోలీసులకు సహాయ సహకారాలు అందించాలన్నారు.

సురక్ష పథకంపై అవగాహన

విశాలాంధ్ర-శావల్యాపురం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని డిఎల్డిఓ మూలె వెంకట రెడ్డి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వేల్పూరు 1,2, కొత్తలూరు వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఎల్డిఓ మాట్లాడుతూ వలంటీర్లు, సచివాలయ కార్యదర్శులు వారి వారి పరిధిలో ఉన్న ప్రతి గృహాన్ని సందర్శించి వివిధ సంక్షేమ పథకాల కింద అర్హులై ఉండి లబ్ధి పొందని అర్హుల యొక్క పత్రాలను పరిశీలించి నమోదు చేసుకుంటారని తెలిపారు. సచివాలయాల వద్ద ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ఎంపిడివో పేరుమీన శీతారామయ్య, తహశీల్దార్ షేక్ జాన్ సైదులు, ఈఓపిఆర్డి సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకంపై అవగాహన

విశాలాంధ్ర-యడ్లపాడు: జగనన్న సురక్ష పథకంపై మంగళవారం యడ్లపాడు ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న యడ్లపాడు తహశీల్దార్ నాంపల్లి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేక సంక్షేమ పథకాలు అందని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి సరైన పత్రాలు మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు. వారికి సంక్షేమ పథకాలు అందేలాగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హనుమా రెడ్డి, ఈఓపీఆర్డీ వరూధిని పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సీసీఆర్సీ కార్డులు తీసుకోవాలి

విశాలాంధ్ర-గురజాల : కౌలు రైతులు అందరూ తప్పనిసరిగా సీసీఆర్సీ కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సంధ్యారాణి తెలిపారు. గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ రైతులందరు కౌలుకు సాగు చేసే ప్రతి ఒక్కరు తప్పని సరిగా సీసీఆర్సీ కార్డులను తీసుకోవాలని, ఈ సీసీఆర్సీ కార్డులను అన్ని సామజిక వర్గాలు వారు పొందవచ్చన్నారు. మరి ముఖ్యంగా సీసీఆర్సీ కార్డుల ద్వారా కనీస మద్దతు ధర, ఇనెప్పుడు సబ్సిడీ, వంటి ప్రభుత్వం అందించువాటన్నింటికి ఇది ఎంతో కీలకం అని వివరించారు. వివిధ రకాల ప్రయోజనాలు చేకూరతాయని వివరించారు. రైతులు సీసీఆర్సీ కార్డులు తీసుకోవాడానికి రైతు భరోసా కేంద్రాలు సంప్రదించి తనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించా కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతాలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన

విశాలాంధ్ర-అమరావతి : మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై మంగళవారం మండల ప్రజా పరషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మాధురి, మండల అధికారులతో పాటు 16 గ్రామ సచివాలయ సిబ్బందికి, గ్రామ వలంటీర్లకు ఈ అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.

జిల్లా ఇన్‌ఛార్జ్ ఎపిడమిక్ అధికారిగా ఇబ్రహీం

విశాలాంధ్ర-శావల్యాపురం : పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సంక్రమిత వ్యాదులు విభాగంలో జిల్లా ఇన్‌ఛార్జ్ ఎపిడమిక్ అధికారిగా శావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సయ్యద్ ఇబ్రహీంను తాత్కాలికంగా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఆయన విధులలో చేరనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సయ్యద్ ఇబ్రహీం మాట్లాడుతూ ఇన్‌ఛార్జ్ ఎపిడమిక్ అధికారిగా నియమించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో శావల్యాపురం మండలాన్ని 15వ స్థానంలో నిలిపడంలో తమవంతు సహాయ సహకారాలు అందించిన అధికారులకు, వైద్య సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం నుండి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు శావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వేమూరి వెంకట భాస్కర్ ఓపీ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు.

జులైలో వరికపూడి సెల శంకుస్థాపన

విశాలాంధ్ర-వెల్దుర్తి: పలనాడు రైతుల 70 సంవత్సరాల కల అయిన వరకపూడిసెల ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆమోదముద్ర వేయడం, 2016లో ఆయన మాచర్లలో ఇచ్చిన మాటకు కట్టుబడి పథకం అనుమతులకు ఆయన చేసిన కృషికి పల్నాడు ప్రజలు తరతరాలుగా రుణపడి ఉంటారని మాచర్ల శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం నాడు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన పల్నాడు, ప్రకాశం జిల్లాలలో నాలుగు మండలాల రైతాంగానికి 1,20,000 ఎకరాల భూమికి సాగునీరు అందటమే కాకుండా త్రాగునీరుకి ఇబ్బంది ఉండదని అన్నారు. ఈ ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతులు సాధించడానికి నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు, శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తీవ్ర కృషి చేశారని అన్నారు. ఎంపీ లావు కృష్ణదేవరాయులు, శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకు కావలసిన నిధులు మంజూరు అయ్యాయని జులై నెల మొదటి వారంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. శంకుస్థాపన అయిన వెంటనే పనులు ప్రారంభమవుతాయని వారు తెలిపారు. పల్నాడు ప్రజల కోరిక తీర్చిన ప్రభుత్వానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, మెగా సంస్థ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

50 పడకల వైద్యశాల ప్రారంభం

విశాలాంధ్ర-మాచర్ల: కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలను తీర్చిదిద్దటమే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు కృష్ణదేవరాయలు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఇటీవల నిర్మించిన అదనపు గదుల భవనాన్ని మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో గతంలో ఏ ప్రభుత్వం ఖర్చు చేయని విధంగా నాడు నేడు పథకం కింద కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి వైద్యశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. మాచర్ల ప్రభుత్వ వైద్యశాల నేటి నుండి 50 పడకల వైద్యశాలగా మారునుందన్నారు. దీంతో ఈ ప్రాంతంలోని శివారు గ్రామాల ప్రజలు అత్యవసర సమయాలలో జిల్లా కేంద్రాలకు తరలి వెళ్లకుండా అన్ని హంగులు, ఆధునిక పరికరాలతో నిర్మించిన మాచర్ల వైద్యశాల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ వైద్యశాలలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, శ్రీనివాస శర్మ, జడ్పిటిసి మల్లు స్వామి, ఎరబోతుల శ్రీనివాసరావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, తాడి వెంకటేశ్వర్ రెడ్డి, ఉప్పలపాటి జానీ, గట్ల కోటిరెడ్డి, మేకపోతుల రామాంజి రెడ్డి, పల్నాడు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రంగారావు, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవో-2గా బెంజమెన్

విశాలాంధ్ర-దుర్గి: మండల రెండవ ఎంఈఓగా బెంజమెన్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు ఎంఆర్సీ కార్యాలయానికి వెళ్ళి ఆయనను శాలువాతో సన్మానించి పూలబొకేలు అందజేశారు. సన్మానించిన వారిలో ప్రధానోపాధ్యాయులు అన్వర్ బాష, అనంతరామయ్య, నభీసాహెబ్, సైదారావు, అపర్ణ తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రపంచాన్ని ఏలే రోజు వస్తుంది..

విశాలాంధ్ర-అమరావతి : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ప్రపంచాన్ని ఏలే రోజు వస్తుందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో నియోజకవర్గ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా సత్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ స్థాయిలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రూ.15 వేలు ప్రోత్సాహకం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో విద్యకు సరైన ప్రోత్సాహం లభిస్తోందన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కూడా ఉండేవి కావని.. కానీ జగనన్న పాలనలో పాఠశాలలు రూపురేఖలు మార్చుకొని కార్పొరేట్ స్కూళ్లకు పోటీ ఇస్తున్నాయన్నారు. విద్యార్థులకు జగనన్న విద్యాకానుక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, గోరుముద్ద వంటి పథకాలతో విద్యార్థులకు అండగా నిలిచారన్నారు. నియోజకవర్గంలో రూ.300 కోట్లు కేవలం విద్య కోసమే ఖర్చు చేశామన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ స్థాయిలో ప్రథమస్థానం సాధించిన పాటిబండ్ల సాయివినీల(వేల్పూరు)కు రూ.15 వేలు, తర్వాతి మూడు స్థానాలు సాధించిన కొండవీటి ప్రజ్వల్(88 తాళ్లూరు)కు రూ.10 వేలు, కొణతాల శ్రీవల్లి(అమరావతి), గుండా రత్నమాణిక్యం (క్రోసూరు)కు రూ.5 వేలు చొప్పున అందించారు. ఇంటర్మీడియట్‌లో ముప్పారపు మానస, బత్తుల దుర్గాప్రసాద్, కంభంపాటి నయోమి, ఉప్పు శ్రావణిలకు రూ.15 వేలు చొప్పున ప్రోత్సాహకాలు అందించారు. ఎంపీపీ మేకల హనుమంతరావు, ఎస్కే హష్మీర్, రొశబాబు, ఈద సాంబిరెడ్డి పాల్గొన్నారు.

హోంగార్డుకు ఎంఆర్ ఫౌండేషన్ సహాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : టౌన్ పోలీస్ స్టేషన్‌లో హోం గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్న ఉయ్యాల ఆశీర్వాదం బోన్ క్యాన్సర్‌తో బాధ పడుతూ గుంటూరు నగరంలోని ఒమేగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆశీర్వాదం వైద్యఖర్చులకు కుటుంబ సభ్యులు ఇబ్బందిపడుతున్న విషయాన్ని హోంగార్డు సంక్షేమ సంఘ నాయకులు ఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్ నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన రూ.50 వేలు అందజేశారు. మంగళవారం ఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గుంటూరు ఒమేగా ఆసుపత్రికి వెళ్లి ఆశీర్వాదం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆశీర్వాదం భార్య కుమారి, కుమారుడు త్రినాథ్‌లకు రూ.50 వేలు అందజేసి, వైద్య ఖర్చులకు వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హోంగార్డ్స్ యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస రావు, హోంగార్డు అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ షేక్ ముబిన్ అహ్మద్, ఫౌండేషన్ ప్రతినిధులు కోట నాగపూర్ణచంద్రరావు, కుప్పాల అనంత నాగేశ్వరరావు, రావుల సీతయ్య, గాయాల వెంకట్ పాల్గొన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్ఆర్టీ సెంటర్లోని గల సంఘం కార్యాలయంలో గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ గతంలో అధికారులు, పాలకులు సమస్యలపై సమీక్ష సమావేశాలు నిర్వహించారే తప్పా పరిష్కారం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు మండలాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీల భవనాల పెచ్చులు ఊడిపోయి, సరైన మరుగుదొడ్లు, స్నానపు గదులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలవుతుందన్నారు. విద్యార్థులు చదువు మీద దృష్టి తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్, గౌరవ అధ్యక్షులు బి.చిన్న నాయక్, కె.వాక్య నాయక్, కోశాధికారి బి.రాంబాబు నాయక్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నారా ఫౌండేషన్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 52 మంది రక్తదానం చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి కాంతయ్య, మాజీ రాష్ట్ర తెలుగు యువత కార్యవర్గ సభ్యులు దగ్గుమల్లి సాంబ శివరావు, మాజీ ఉప సర్పంచ్ నాదెండ్ల నెల్లూరి పూర్ణయ్య, తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి కుర్రా అప్పారావు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశే లక్ష్యం

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రమైన పెదకూరపాడులో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ వీరస్వామి, ఎస్సై వెంకట్రావు, కానిస్టేబుల్ మురళి, రోసియా, రమేష్ సిబ్బంది, కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం వీరస్వామి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మత్తు పదార్థాలు తీసుకోవడం వలన అనర్థాలను వివరించారు. మత్తు పదార్థాలు విక్రయించే వారి సమాచారాన్ని తెలియజేయాలన్నారు. అనంతరం కచ్చిరి సెంటర్లో మానవహారంగా ఏర్పడ్డారు.

జీవనోపాధిపై అవగహన సదస్సు

విశాలాంధ్ర-గురజాల : నియోజకవర్గ పరిధిలోని బ్యాంకర్లకు, స్వయం సహాయక సంఘాల వీఓఏలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో పథక సంచాలకులు బాలు నాయక్ మాట్లాడుతూ సుస్థిరత అభివృద్దే లక్ష్యంగా మహిళలు ఆదాయాన్ని పెంచే కార్యక్రమాలు తయారుచేయాలని సూచించారు. కలెక్టర్ శివ శంకర్ ఆదేశాల మేరకు సిబ్బంది అందరూ కూడా బ్యాంక్ లింకేజ్ ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, జగనన్న తోడు, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాంకర్లు మాట్లాడుతూ తీసుకొన్న రుణాలను జీవనోపాదుల ద్వారా అభివృద్ధి చెందాలని సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎల్డీఓ గబ్రూ నాయక్, బ్యాంక్ మేనేజర్లు, మండల సమాఖ్య అధ్యక్షురాలు ముత్తమ్మ, డీపీఎంలు హనుమా నాయక్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అందకుంటే స్పెషల్ డ్రైవ్‌లో పరిష్కారం

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు జగనన్న నవరత్నాలు అందని వారికి ఫిర్యాదులు స్వీకరించే దానికి జగనన్న సురక్ష పథకంలో భాగంగా రెండు టీములను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ప్రసాదరావు తెలిపారు. ఈ రెండు టీములు జులై 1వ తేదీ నుండి అన్ని గ్రామాలలో పర్యటించి పథకాలు అందకపోవడంపై ప్రజలకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యను ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ రెండు కమిటీలకు తాసిల్దార్, ఎంపీడీవోలు నేతృత్వం వహించనున్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-శావల్యాపురం: ఉపాధ్యాయ వృత్తిలో పదోన్నతులు, బదిలీలు సర్వ సాధారణం అని యూటీఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ అన్నారు. మండలంలోని కారుమంచి ఎస్సీ కాలనీలోని ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పూజల వెంకట రమణ, ఉపాధ్యాయురాలు నిర్మలాదేవిలు బదిలీ అయిన సందర్భంగా మంగళవారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈసందర్భంగా బదిలీ అయిన ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయురాలులను ఘనంగా దుశ్శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా హెచ్ఎం మాదాల రామకోటేశ్వరరావు మాట్లాడారు. శంకర రంగారావు, మోహన రావు, సందాని, శ్రీదేవి, సుజాత, శివపార్వతి, విజయలక్ష్మి, విజయకృష్ణ పాల్గొన్నారు.

ప్రకటన

కూనిశెట్టి వాసు దేవ గుప్తా, S/o. ముసలయ్య అను నేను డి.నెం.11-14-9/1, రామిరెడ్డి పేట, నరసరావుపేట టౌన్ అండ్ మండలం, పల్నాడు జిల్లాకు చెందిన హిందూ కుటుంబంలో జన్మించాను. కొంతకాలంగా నా స్వంత నిర్ణయంతో క్రైస్తవ విశ్వాసమును అవలంబిస్తున్నాను. కావున కూనిశెట్టి వాసు దేవ గుప్తా అను నేను ఇక నుండి క్రైస్తవుడిగా గుర్తించబడుదును.

స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

దువ్వూరి ఏసు రాజు తండ్రి డేవిడ్ జాన్(లేట్) అను నేను పల్నాడు జిల్లా మాచర్ల మండలం మాచర్ల నివాసినైయున్నాను. అయితే గుంటూరు జిల్లా, గుంటూరు నగరం లోని కొరటిపాడు ఏరియాలో నేను హక్కుదారుడిగా ఉన్న సర్వే నెం.107లో D NO : 6817/1994 గా గల 261.77 గజాల స్థలానికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు రెండు నెలల క్రితం మా ఇంటికి పెయింటింగ్ వేస్తున్న సమయంలో కనిపించకుండా పోయినవి. ఎంత వెతికినను కనబడటం లేదు. నాకు సంబంధించిన డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినయెడల 8500794445 నెంబర్‌కు తెలియజేయగలరు.

భవనాల నిర్మాణం పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: జిల్లాలో భవనాల నిర్మాణం పూర్తి చేయాలని పంచాయ తీరాజ్ పర్యవేక్షక ఇంజ నీరు(ఎస్ఈ) జి.ముత్యం బాబు తెలిపారు. పీఆర్ కార్యాలయంలో మంగళవారం పర్చూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఎస్ఈ ముత్యంబాబు మాట్లాడుతూ జిల్లాలో అంగన్‌వాడీ, గ్రామసచివాలయ, ఇతర భవనాలు 400 వరకు నిర్మాణంలో ఉన్నాయని, వాటిని సెప్టెంబరులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో పనులు పూర్తి అయిన వాటికి రూ.35 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని, ప్రణాళికాబద్ధంగా లక్ష్యాలను ఎంచుకొని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఏఈలను త్వరగా భర్తీచేస్తామని, సీసీ రోడ్లు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా జరుగుతున్నాయని తెలిపారు. గ్రామ సచివాలయ సహాయక ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. వీరివెంట డీఈఈ రాజన్‌బాబు ఉన్నారు.

ఎంఈఓ వెంకటరామయ్య బాధ్యతలు

విశాలాంధ్ర-పర్చూరు: మండల విద్యాధికారుల బదీలిల్లో భాగంగా పర్చూరు ఎంఈఓ నాగేశ్వరరావు గుంటూరు జిల్లా తాడేపల్లి బదిలీ అయ్యారు. మద్దిపాడు మండలంలోని లింగంగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న వెంకటరామయ్యను పర్చూరు బదిలీ చేయగా బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

ఫస్ట్ ర్యాంక్ సాధించిన పావనికి సన్మానం

విశాలాంధ్ర యద్దనపూడి : మండలంలో అనంతవరం ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో స్కూలు ఫస్ట్ ర్యాంక్ సాధిం చిన తిరుపతి పావనిని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కృషి పట్టుదలతో కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.చుక్కయ్య, యమ్.రాఘవ రెడ్డి, టి వి కె ప్రసాద్, టి శ్రీనివాసులు, రాంమోహన రావు, ఆర్ యోహాను, సరస్వతి,విషరాణి,రజనీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంఈఓ2గా గోపి బాధ్యతలు

విశాలాంధ్ర యద్దనపూడి : డైట్ కళాశాల అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న చిలుకూరి గోపి,యద్దనపూడి మండల విద్యాశాఖ అధికారి 2గా నియమితులై బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు , డైట్ లెక్చరర్లు, పలువురు టీచర్లు ,నూతన ఎంఈఓను కలిసి అభినందించారు.ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన గోపి మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అందరి సమన్వయంతో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రావి శ్రీనివాసరావు, శ్యామ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఒక్కటైన ప్రేమ జంట

విశాలాంధ్ర యద్దనపూడి : మండలంలోని గన్నవరం గ్రామా నికి చెందిన పఠాన్ బాజీ, చింతపల్లిపాడు గ్రామానికి చెందిన సంధ్యా రాణి గత కొంతకాలం గా ప్రేమించుకుని మంగళవారం ఇరువర్గాల పెద్దల అంగీకారంతో యద్దనపూడి పోలీస్ స్టేషన్లో మూడుముళ్ల బంధంతో ఒకటయ్యారు. ఈ కార్యక్రమంలో ఇరు కుటుంబాల సభ్యులు, గ్రామ పెద్దలు సహకారంతో పోలీస్ స్టేషన్లో పెళ్లి చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పోలీసులు గ్రామ పెద్దలు ఇరు వర్గాలా కుటుంబాలు గొడవ పడకుండా సమస్యను సానుకూలంగా పరిష్కరించారు. కలిసిమెలిసి ఉండమని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నల్లపునేని రంగయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు నగదు పంపిణీ

విశాలాంధ్ర కొరిశపాడు : మండలంలోని ఎర్రబాలెం తిమ్మన పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు సర్టిఫికెట్లు మెడల్స్ నగదు విద్యా కమిటీ చైర్మన్ చేతుల మీదుగా అందించడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, సాదినేని శ్రీనివాసరావు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

29న బక్రీద్ పండుగ

విశాలాంధ్ర-రేపల్లె : ఈ నెల 29వ తేదీన బక్రీద్ పండుగను ముస్లిమ్ సోదరులు జరుపుకోవాలని గవర్నమెంట్ ఖాజీ సయ్యద్ తయ్యబ్ అహమ్మద్ ప్రకటించారు. సోమవారం నెలవంక కనబడడంతో ఒక ప్రకటనలో తెలిపారు. ఇస్లామియా హిజ్రీ క్యాలెండర్ ప్రకారం జుల్ హిజ్జా 10వ తేదీ నాడు ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు పవిత్ర బక్రీద్ పండుగను జరుపుకుంటారని చెప్పారు. కాగా, 2023 సంవత్సరం జుల్ హిజ్జా నెలవంక సోమవారం కనిపించడంతో ఈనెల 29న దేశవ్యాప్తంగా ముస్లింలు పవిత్ర బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకొనున్నారని వివరించారు. ఆరోజు ఆ అల్లాహ్ ప్రసన్నత కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని ఆయన తెలిపారు.

పంట సాగుదారు హక్కు పత్రంపై అవగాహన

విశాలాంధ్ర కొరిశపాడు : మండలంలోని పమిడిపాడు గ్రామంలో మంగళవారం రైతు భరోసా కేంద్రంలో కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రం పొందడంపై వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసరావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు పంటపై మాత్రమే హక్కు ఉంటుందని 11 నెలల కాల పరిమితితో భూ యజమానికి సాగుదారులకు ఒప్పంద ఉంటుందని, భూమి మీద ఎలాంటి హక్కు కౌలు రైతుకు ఉండదని ,భూ యజమాని నిశ్చింతగా కౌలు రైతుకు సహకరించాలని కోరారు. పంట సాగుదారు పంట పండించడంలో ఎన్నో కష్టాలు పడుతున్నాడని పంట సాగు దారు హక్కు పత్రం పొందడం ద్వారా పంట రుణం, రైతు భరోసా, పంట నష్టపరిహారం, యంత్ర పనిముట్లు, విత్తనాలు ఉచితంగా పొందటానికి అవకాశం ఉంటుందని వివరించారు. కౌలు రైతులందరూ రైతు భరోసా కేంద్రాలలో వీఆర్వోలు, విఏఏలు, వీహెచ్ఏలను సంప్రదించి భూయజమాని సహకారంతో పంట కౌలు దారు హక్కు పత్రం పొందాలని తెలిపారు.

చేనేత వస్త్రాలను ప్రభుత్వమే కొనాలి

పిల్లలమర్రి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - బాపట్ల : జీవన పోరాటం చేస్తూ తీవ్ర ఆటుపోట్లు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులకు ఉపశమనం కలగాలంటే చేనేత వస్త్రాలను ప్రభు త్వం కొనుగోలు చేయాలని సీపీఐ ఏపీ చేనేత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వర రావు అన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టి రద్దు చేయాలని, కార్మికులకు, ఉపవృత్తుల వారికి వర్తింపజేసి చేనేతకు 11 రకాల వస్త్రాల రిజర్వేషన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ రోడ్‌లో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం, ఏఐటీయూసీ, రాష్ట్ర చేనేత జన సమాఖ్య, చేనేత కాంగ్రెస్, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం తదితర సంఘాల తరఫున కార్మికులు, నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతన్న నేస్తం పథకాన్ని ప్రతి చేనేత కార్మి కుడికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని విధంగా చేనేత కార్మికుల బతుకులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు మగ్గాలపై నేసిన చేనేత అవసరాలపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని పాలక ప్రభుత్వాలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 2023-24 వార్షిక బడ్జెట్‌లో కేవలం 200 కోట్లు మాత్రమే చేనేత కార్మికుల సంక్షేమానికి కేటాయిం చిందన్నారు. కనీసం 5వేల కోట్లు అయినా కేంద్ర కార్మి కుల అభివృద్ధి, సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు పని లభించడం లేదని, ఫలి తంగా ఆర్థిక బాధలతో చేనేత కార్మికులు సతమత మవుతున్నారని, తక్షణం ప్రభుత్వమే బాధ్య త తీసుకొని నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని కోరారు. మిల్లు వస్త్ర తాకిడికి చేనేత బతుకులు తలకిందులు అవుతున్నాయన్నారు. చేనేతలపై జీఎస్టి వేసి నేతన్నల నడ్డి విరుస్తున్నారన్నారు. నేతన్న నేస్తం పథకాన్ని కార్మికులందరికీ షెడ్డు కార్మికులకు, ఉపవృత్తుల వారికి వర్తింపజేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మేడ వెంకట్రావు, గొట్టిము క్కల బాలాజీ, దేవన వీర నాగేశ్వరరావు, సత్యనారా యణ, శీలం వెంకటేశ్వర్లు, పి కొండయ్య, బీరకాయ పరమేశ్వరరావు, కాటూరి వెంకటేశ్వర్లు, హేమ సుందర్ రావు, బండారు బాలాజీ, చింతం గంగాధర్రావు, దాశ రథి, మాచర్ల గౌరీ శంకర్, గుంటూరు మల్లికార్జున, కోట సుబ్బారావు, భూషణ బాబు, ఎన్.బాబురావు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా బాధితులకు న్యాయం చేస్తాం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : కులాలకు, మతాలకు, పార్టీ లకు అతీతంగా నేరాలను నిరోధించి శాంతిభద్రతలను పరిరక్షించుకుంటూ బాధితులకి న్యాయం చేసేందుకు పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుంటుందని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లాలో చెరుకుపల్లి మండలం రాజ వోలు గ్రామంలో ఇటీవల జరిగిన సంఘటనను ఉద్దే శించి కొంతమంది పోలీస్ శాఖపై చేస్తున్న ఆరోపణలను ఎస్పీ ఖండించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉప్పాల అమర్నాథ్ ఘటనపై పోలీసులు స్పందించలేదని కొంతమంది నిరాధారమైన ఆరోపణలు చేయటం సరి కాదన్నారు. ఉదయం 7 గంటలకే టీవీలలో బ్రేకింగ్ న్యూస్ వస్తున్న పోలీస్ అధికారులు స్పందించలేదని, గుంటూరు జిజిహెచ్ హాస్పిటల్‌కి బాధితుడు వెళ్లిన తరువాతనే పోలీసులు స్పందించారని నిందలు వేయటం సరికాదన్నారు. పోలీస్ శాఖపై వేస్తున్న నిందలు పూర్తిగా అవాస్తవమని ఘటన జరిగిన తరువాత సమాచారం తెలుసిన వెంటనే చెరుకుపల్లి ఎస్సై కొండారెడ్డి ఉదయం 6 గంటలకు చెరుకుపల్లిలోని హాస్పటల్‌కు బాధితుడి దగ్గరకు వెళ్లారన్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు ఎస్సై స్వయంగా అంబులెన్స్‌ను పిలిపించి బాధితుడితో పాటు జీజీహెచ్‌కు వెళ్లారన్నారు.బాధితుడు ఆసుపత్రికి చేరుకోవటానికి ముందుగానే రేపల్లె రూరల్ సిఐ శివశంకర్ హాస్పిటల్ దగ్గర ఉండి బాధితుడిని దగ్గరుండి ఆసుపత్రిలో చేర్పించార న్నారు. ముద్దాయిలు గంజాయి మత్తులో నేరం చేశారని చెప్పటం అవాస్తవమ న్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 42 గంజాయి కేసులు నమోదు చేసి 142 మందిని అరెస్ట్ చేశామన్నారు. అదేవిధంగా జిల్లాలో ఇప్పటి వరకు గంజాయి క్రయ విక్రయాలకు పాల్ప డుతున్న 4 గురుపై పీడీ చట్టం ప్రయోగించా మన్నారు. ప్రస్తుతం జిల్లాలో గంజాయి క్రయవిక్రయా లను పూర్తి స్థాయిలో నిర్మూలించామన్నారు. గంజాయి మత్తులో ముద్దాయిలు నేరం చేశారనే నిరాధార ఆరోప ణలు చేయడం సబబు కాదన్నారు. గతంలో ముద్దాయికి మృతు ని కుటుంబానికి మధ్యనున్న వ్యక్తిగత వివాదం కారణంగా ఈ ఘటన జరిగిందన్నారు. ముద్దాయిలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కౌంటర్ కేసు పెట్టడానికి ప్రయ త్నించారని అభియోగం చేయటం అవాస్తవమన్నారు. మృతుడు అమర్నాథ్ తల్లి నుండి పిర్యాదు అందిన వెంటనే స్పందించి కేవలం 24 గంటలలోనే ముదా ్దయిలను పోలీస్ కస్టడీలోకి తీసుకొని అరెస్టు చేశామ న్నారు. నేర విచారణ నిష్పక్షపాతంగా జరగడానికి ఫిర్యాది సూచన మేరకు వేమూరు సిఐ వెంకటేశ్వర్లు ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించి దర్యాప్తు చేపిం చామన్నారు. నేర స్థలాన్ని క్లూస్ టీంతో క్షుణ్ణంగా పరిశీలించి శాస్త్రీయ పద్ధతిలో భౌతిక సాక్షాదారులను సేకరించామన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం పోలీస్ శాఖపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. సేకరిం చిన ప్రతి ఒక్క ఆధారాన్ని కోర్టు ముందు ఉంచి ముద్దా యిలకు సరైన శిక్ష పడే విధంగా వ్యవహరి స్తున్నామన్నారు. కేసు దర్యాప్తు గురించి ఎవరు కూడా అపోహలు పెట్టుకోవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖ యొక్క అంతిమ ఉద్దేశం బాధితులకి ఖచ్చితమైన న్యాయం జరగటమేనని, ఎవరు కూడా వారి వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోలీస్ శాఖపై బురద జల్లే ప్రయత్నం చేయవద్దన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు బాధితులకు న్యాయం చేయాలని ఉద్దేశంతోనే పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పోలీస్ శాఖ పనిచేస్తుందన్నారు. 24 గంటలు పాటు శాంతి భద్రతల పరిరక్షణ కోసం పనిచేసే పోలీస్ శాఖ పై తమ స్వార్థ ప్రయోజనాల కొరకు అభియోగాలు మోపవద్దని జిల్లా ఎస్పీ సూచించారు.

కౌలు రైతులు హక్కు పత్రాలు పొందాలి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : కౌలు రైతులు తప్పనిసరిగా పంట సాగుదారు హక్కు పత్రాలు పొందాలని ఎంపిడిఓ బి.శేషమాంబ అన్నారు.మంగళవారం మండలంలోని కోమలి, భవనంవారి పాలెం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో వ్యసాయశాఖ ఆధ్వర్యంలో కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు (సిసిఆర్సి) పొందటం పై అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ యజమానులుకు నష్టం వాటిల్లకుండా కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలను జారిచేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. కార్డు ఒప్పంద కాలపరిమితి 11 నెలలు మాత్రమే ఉంటుందని ఈ కార్డు ద్వారా సాగుదారులకు భూమి పై ఎటువంటి హక్కు ఉండదని కేవలం పంట పైన మాత్రమే హక్కు ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సీహెచ్ సత్యానంద్, భవనంవారిపాలెం గ్రామ సర్పంచ్ మోదుగుల శివ నాగేశ్వరి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొంతి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు ఏ.వీరనాయుడు, సర్వోత్తమ రావు, వ్యవసాయ విస్తరణ అధికారి సుదర్శన్ రావు, శేషమ్మ , పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాసరావు, వసుందర లక్ష్మి, పీఏసీఎస్ కోమలి పర్సనల్ ఇంచార్జ్ వీరారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రసాదు, విజయదుర్గ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు చేరవేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా తాంద్ర మాట్లాడుతూ గ్రామాలలో పటిష్టంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సచివాలయం సిబ్బంది వాలంటీర్లు చేపడితేనే క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి వెళ్ళి సమగ్ర కుటుంబ సర్వే చేయాలన్నారు.మారుమూలన ఉన్న కుటుంబాలకు కూడా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ఫలాలు అందజేయాలి అన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి వ్యక్తిని కలిసి వారికి అందిన పథకాలు గురించి వివరాలతో కూడిన డేటా సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కుంటా రత్నబాబు, కార్యదర్శి సువర్చల, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

విశాలాంధ్ర యద్దనపూడి : మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎంపీపీ పులగం రజిని అన్నారు .స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు .ముందుగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తమ శాఖల పరిధిలోని అభివృద్ధి పథకాలపై ప్రసంగించారు . ఈ సందర్భంగా ఎండిఓ కృష్ణకుమారి మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్న దృష్ట్యా తాగునీటి కి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. జగనన్న ఇళ్లను త్వరగా పూర్తి చేసేందుకు అదనంగా 20 వేల రూపాయలు మంజూరు చేశారని, ఇంకా అవసరమైతే వెలుగు ద్వారా లోన్లు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి చిలుకూరి నాగరత్నమ్మ, డిప్యూటీ తహసిల్దార్ మస్తాన్ రావు, వైద్యాధికారిణి సుభాషిని,పశువైద్యాధికారి సురేష్, ఏపీఎం వెంకట్రావు, ఏపీవో రమేష్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి ఆదినారాయణ , ఐసిడిఎస్ సుజాత,పిఆర్ఏఈ సురేష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ,సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అట్టహాసంగా చైతన్య రథయాత్ర

విశాలాంధ్ర-బాపట్ల : వైసీపీ ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన రాష్ట్ర ప్రజలకు భరోసానిస్తూ ఇటీవల జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన భవిష్యత్ కు గ్యారెంటీ మినీ మ్యానిఫెస్టోను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చైతన్య రథయాత్ర బస్ యాత్ర బాపట్ల నియోజకవర్గంలో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు.ముందుగా పార్టీ కార్యాలయానికి చేరుకున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు భవిష్యత్తు కు గ్యారెంటీ బస్‌లో పట్టణములోని శ్రీ భావన్నారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చైతన్య రథం యాత్రను ప్రారంభించారు. అనంతరం జమ్ములపాలెం ఫ్లై ఓవర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మనిఫెస్టో మీద చర్చ కార్యక్రమం నిర్వహించి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయబోయే ప్రజా సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని పార్టీకి చేరువ చేసే విధంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా బాధ్యత తీసుకోవాలని తెలుగుదేశం శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు, దేవినేని ఉమామహేశ్వరరావు, ఆలపాటి రాజా, నక్కా ఆనందబాబు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు తదితరులున్నారు.

నిష్పక్షపాతంగా కేసు విచారణ చేపట్టాలి: శ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల : చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలెం గ్రామా నికి చెందిన ఉప్పాల అమర్నాథ్‌ను కిరాతకంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కేసును నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ తెలిపారు. బాపట్ల మున్సిపల్ కార్యాలయం దగ్గర ఉన్న త్రోవ కాలువ వంతెనపై సీపీఐ, బీఎస్పీ, కాంగ్రెస్, వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ జగన్ పాలన ప్రారంభమై నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికి మేలు జరగకపోగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు. మహిళలకు రక్షణ లేదని, హత్యలు, మానభంగాలు దౌర్జన్యాలతో పాలన సాగిస్తున్నారన్నారు. పదవ తరగతి చదువుతున్న ఉప్పాల అమర్నాద హత్యతో వైసీపీ పాలన విధానం తేటతెల్లమైందని శ్రీధర్ ఆరోపించారు. మృగాలను తలపించే విధంగా వైసీపీ కార్యకర్తలు వ్యవహ రిస్తున్నా పోలీసు యంత్రాంగం కళ్ళుండి చూడలేని చెవులు ఉండి వినలేని విధంగా వ్యవహరిస్తున్నారు. పోలీసులే తప్పుడు విధంగా కేసుని పక్కదారి పట్టిం చేలా వ్యవహరిస్తున్నారని శ్రీధర్ మండిపడ్డారు. అమర్నాథ్ మరణానికి కారకులైన నిందుతులను కఠినంగా శిక్షించాలని రూ.50 లక్షలు పరిహారం అందించి ప్రభుత్వ భద్రతతో కూడిన ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ, బీఎస్పీ ,కాంగ్రెస్ పార్టీలు డిమాండ్ చేశారు. ఈ రాస్తారోఖోలో నాయకులు షేక్ జిలాని, షేక్ షబ్బీర్, మామిడి బత్తుల అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోనెపూడి రవి, చిన్న వెంకయ్య, కాగిత కిరణ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు దండు రేణుక, సీనియర్ నాయకులు చింతా బాబూరావు, యుగంధర్, రాంబాబు, బిఎస్పీ పార్టీ సీనియర్ నాయకుడు కాగిత కోటేశ్వర రావు, బిఎస్పీ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కొచ్చిర వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

విశాలాంధ్ర - రేపల్లె : పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. పట్టణానికి చెందిన పొన్నూరు మురళీధర్ రావు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అతనికి చికిత్స చేసేందుకు వైదులు రూ.11లక్షలు ఖర్చు అవుతుందని చెప్పటంతో వైసీపీ పార్టీ నాయకులకు తెలపడంతో, ఎంపీ మోపిదేవి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి రూ.11లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించినట్లు తెలిపారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు బాధిత కుటుంభ సభ్యులకు అందజేశారు.

జగనన్న పాలనలో ప్రజల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర - బల్లికురవ : కార్మికులు,కర్షకులు,చేనేతలు చేతివృత్తులు, ఎదబడుగు,బలహీన వర్గాలు వారు ఇలా అన్ని వర్గాల ప్రజల జీవితాలలో వెలుగులు నింపేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన ఉందని శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నక్కబొక్కలపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు సంతమాగులూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి,గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల బలిరామయ్య,మండల కో ఆప్షన్ సభ్యులు షేకు శ్రీనువలి,ప్రచార కమిటీ అధ్యక్షుడు టి.నరేష్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు రక్షణ లేదు: వర్ల

విశాలాంధ్ర-బాపట్ల : రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు రక్షణ లేదని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. జిల్లాలో మొదటి సారిగా బాపట్ల పట్టణంలో మంగళవారం భవిష్య త్తుకు గ్యారంటి చైతన్యరథయాత్రను ప్రారంభించి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వర్ల మాట్లాడుతూ చెరుకుపల్లి మండలం ఉప్పాల వారిపాలెంలో అమర్నాథ్‌ను దహనం చేయటం వైజాగ్ ఎంపి కుటుంబీకులు కిడ్నాప్ కావటం, బాలి కపై స్వామిజీ అత్యాచారం చేయటం వంటి సంఘ టనలు చూస్తే రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు ఏమాత్రం రక్షణ లేదన్నారు. ముఖ్యమంత్రికి నైతిక విలువలు ఉంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం శాంతివంతంగా ఉండాలని భావదేవుని ప్రార్ధించి రథయాత్ర ప్రారంభించామన్నారు. తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రవేశ పెట్టిన హామీలతో వైసీపీ శ్రేణుల వెన్నులో వణుకు పట్టిందని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొ న్నారు. వైసీపీ పాలనలో దళిత వర్గాలు దగా పడ్డాయన్నారు. దళితులు అధికంగా ఉన్న బాపట్లలో రాజ్యంగ ఫలాలు అందుకోలేకపోతున్నారన్నారు. ప్రజల్ని చైతన్య పర్చేందుకు చైతన్యయాత్ర నిర్వహిస్తు న్నామన్నారు. వైసీపీ మోసపూరిత వాగ్దానాలు చేస్తుందన్నారు. యువత నిర్వీర్యం అయ్యారన్నారు. రాష్ట్రంలో పిల్లలకు కూడా రక్షణ లేకుండా పోయిం దని నాసిరకు మద్యంతో సొమ్ము చేసుకుంటూ రాష్ట్రా న్ని అదోగతి పాలుచేస్తున్న ముఖ్యమంత్రి పదవికి జగన్ అనర్హుడని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. అరాచకాలు, దుర్మార్గాలతో రాష్ట్రం ఇబ్బంది పడుతుందని మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ అక్రమ ఇసుక తవ్వకాలకు బాపట్ల అడ్డగా మారిందన్నారు. వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున ఇసుకతవ్వి తరలిస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన యువగళం, చంద్రబాబు పర్యటన, బస్సుయాత్రతో వైసీపీ గుండెలలో గుబులు పుట్టిందన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రులు దేవినేని ఉమా మహే శ్వరరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, బాపట్ల పార్ల మెంట్ అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు, రేపల్లె, అద్దంకి ఎమ్మెల్యేలు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికు మార్, మాజీ ఎంపి శ్రీరామ్మాల్యాద్రి. నల్లగొట్ల స్వామిదాసు, రాష్ట్రనాయకులు నలగల రాజశేఖర్, తాతా జయప్రకాష్ నారాయ మానం విజేత, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఎం.ఎం కొండయ్య కొనకొల్లు, నారాయణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

పంట సాగు హక్కు పత్రాలు పొందాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రతి ఒక్క కౌలు రైతు పంట సాగు హక్కు పత్రం పొందాలని మండల వ్యవసాయ అధికారిణి ఐ.సుమతి అన్నారు. పంట సాగు హక్కు పత్రం ఉంటేనే పంట నమోదుకు ప్రభుత్వ పథకాలు అందుతాయి అన్నారు. కార్డు పొందాలంటే కౌలుకి ఇచ్చే రైతు పొలం పాస్ బుక్ జిరాక్స్ కావాలన్నారు. రక్త సంబంధీకులకు పంట సాగు హక్కు పత్రం చెల్లదన్నారు. దీనిని పొందడం ద్వారా పంటలను రైతు భరోసా కేంద్రంలో అమ్ముకోవచ్చునని తెలిపారు. పంట నష్టపరిహారం పొందవచ్చని, పంటల భీమా చేయించుకోవచ్చును అని అన్నారు. ప్రభుత్వం అందించే రైతు భరోసా సాయాన్ని పొందవచ్చును అని అన్నారు. కౌలు రైతులందరూ ఆర్ బీ కే సిబ్బందిని, వీఆర్ఓలను సంప్రదించి పంట సాగు హక్కు పత్రాలు పొందవలెనని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ బీ కే సిబ్బంది పాల్గొన్నారు.

నేడు టీడీపీ బస్సు యాత్ర

విశాలాంధ్ర - చీరాల రూరల్: తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు గ్యారంటీ బస్సు యాత్ర ఈ నెల 21వ తేదీన చీరాలలో బుధవారం జరగనున్నదని నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎంఎం కొండయ్య తెలిపారు. మండలంలోని ఈపురుపాలెం ఉదయం 10.30కు యాత్ర ప్రారంభమై కార్యకర్తలతో, నాయకులతో సెల్ఫి కార్యక్రమం అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు.చేనేత కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం తర్వాత భోజన విరామం ఉంటుందన్నారు.పేరాల మసీదులో, చర్చిలో ప్రార్థనలు చేసి ముక్కోణం పార్కు వద్ద డా. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించనున్నారు. వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం, కొణిజేటి చైతన్యపురి కాలనీలలో ప్రజలతో మమేకమై రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తామని యాత్రలో అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

రైతులకు అవగాహన

విశాలాంధ్ర మార్టూరు : మండ లంలోని నాగరాజుపల్లి, రాజుపాలెం గ్రామాలలో కౌలు రైతులకు భూ యజమానులుకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకునేందుకు జూన్ 20 నుంచి జూన్ 28 వరకు ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. కౌలు భూయజమానులకు అవగాహనా కలిగించి కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు గ్రామ రెవిన్యూ అధికారి ద్వారా మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. కౌలు రైతులకు కౌలు కార్డు ఇవ్వటం వలన భూయజమానికి ఎటువంటి నష్టం ఉండదని తెలిపారు. అలాగే బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీకులాలకు చెందిన భూమి లేని కౌలు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా రూ 13,500 లబ్ది చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి కిరణ్ కుమార్, గ్రామ వ్యవసాయ సిబ్బంది హరిబాబు, రాధకృష్ణ , విఆర్ఓ రవి రైతులు పాల్గొన్నారు.

అమర్నాథ్ కుటుంబాన్నిఆదుకుంటాం..

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : చెరుకుపల్లి మండలం ఉప్పాల వారి పాలెంలో అతి కిరాతకంగా హత్యగావించ బడ్డ ఉప్పాల అమర్నాథ్‌ను బీజేపీ నాయకులు మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమర్‌నాథ్ కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. అనంతరం రూ.1 లక్ష రూపాయల చెక్కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ అడ్డూరి శ్రీరామ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్, బిజెపి యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ చైతన్య ,మీడియా అధికార ప్రతినిధి చందు సాంబశివరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఎల్ మోహన్ గౌడ్, నగరం, రేపల్లె భారతీయ జనతాపార్టీ నాయకులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలకు రుణాలిస్తాం

విశాలాంధ్ర చీరాల: కేంద్ర ప్రభుత్వ పథకా లైన పిఎంఈ జిపి,పి ఎంఎఫ్ ఏంఈ కి ఎంత మంది అర్హులైన లబ్ధిదా రులు ఉన్న కెనరా బ్యాంక్ లబ్ధిదారులకు రుణం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని కెనరా బ్యాంక్ మేనేజర్ రవీంద్ర అన్నారు. చీరాల మండలం వైఎస్ఆర్ కేపి,మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో విభిన్న శాఖల సమన్వయంతో జీవనోపాధి ఋణ మెళ ఏపిఎం సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆరు బ్యాంకుల ప్రతినిధులు,విఓఏ లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సుబ్బారావు మాట్లాడుతూఈ సంవత్సరం 7420 మందికి ఋణాలు ఇప్పించాలని ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలు ఇచ్చారని,ప్రతి గ్రామ సంఘం నుండి పిఎంఈజిపి పథకం కింద 2,పిఎంఎఫ్ఎంఈ పథకం క్రింద 2 జగనన్న బడుగువికసం కిందా 2, స్త్రీ నిధి,ఉన్నతి,సిఐఎఫ్,బ్యాంక్ లింకేజ్,ఫిషరీస్ డిపార్ట్మెంట్, ఏ హెచ్ డి, చేనేత,వ్యవసాయ శాఖ మొదలగు డిపార్ట్మెంట్ నుండి గ్రామంలో ఉన్న నిరుద్యోగులను గుర్తించి ఉపాధి కల్పన అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గవినివారిపాలెం యూనియన్ బ్యాంక్ మేనేజర్ యెహెూషువ,జాన్సపేట యూనియన్ బ్యాంక్ మేనేజర్, ఇపురుపాలెం ఎస్ బి ఐ ఫీల్డ్ ఆఫీసర్,కెనరా బ్యాంక్-2 ఫీల్డ్ ఆఫీసర్, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఏవో సిసిలు సుబ్బారావు,అనురాధ,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.